క్లుప్తంగా

పాఠశాలలు తెరిచేలోగా పూర్తిచేయాలి



యూనిఫాంలు పరిశీలిస్తున్న డీఆర్డీవో

దండేపల్లి: పాఠశాలలు తెరిచేలోగా యూనిఫాంలు కుట్టడం పూర్తి చేయాలని డీఆర్డీవో కిషన్ సూచించారు. మండలంలోని నెల్కివెంకటాపూర్, నాగసముద్రం గ్రామాల్లో యూనిఫాం కుడుతున్న సెంటర్లను పరిశీలించారు. అనంతరం కన్నెపల్లి గ్రామాన్ని సందర్శించి, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉపాధి కూలీలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో ప్రసాద్, ఏపీవో దుర్గదాస్, ఏపీఎం బ్రహ్మయ్య, సీసీలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'పది' సప్లిమెంటరీ పరీక్షలు

మంచిర్యాలఅర్బన్: జిల్లాలో పదోతరగతి సప్లిమెంటరీ పరీక్షలు బుధవారం కొనసాగాయి. సెకండ్ లాంగ్వేజ్ తెలుగు, హిందీ, ఉర్దూలో 21 మందిగాను 15 మంది విద్యార్థులు హాజరుకాగా 06విద్యార్థులు గైర్హాజరయ్యారు. మంచిర్యాల జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన రెండు పరీక్ష కేంద్రాలను డీఈవో యాదయ్య పరిశీలించినట్లు అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ దామోదర్‌రావు తెలిపారు.

కృతజ్ఞతలు తెలిపిన వివేక్

భీమిని: పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో తన తనయుడు గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించినందుకు చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రజలకు బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. కన్నెపల్లి మండలంలోని జన్కాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామస్తులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ సృజన-నర్సింగరావు దంపతులు, భీమిని, కన్నెపల్లి మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, రామాంజనేయులు పాల్గొన్నారు.

నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టాలి



డంపుయార్డు పరిశీలిస్తున్న డీపీవో

జైపూర్: గ్రామాల్లో నిరంతరం పారిశుద్ధ్యం, పరిశుభ్రత పనులు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి డి.వెంకటేశ్వర్‌రావు తెలిపారు. మండలంలోని టేకుమట్ల గ్రామాన్ని మొబైల్ తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. రోడ్లపై ప్లాస్టిక్ లేకుండా శుభ్రం చేయించాలని, ప్రతి రోజు రహదారులు, మురుగు కాల్వలు శుభ్రం చేయడంతో పాటు ట్రాక్టర్ ద్వారా ఇంటింటి చెత్త సేకరించాలన్నారు. నర్సరీల్లో మొక్కల పెంపకంపై దృష్టి పెట్టాలని ఉదయం, సాయంత్రం చెట్లకు నీళ్లు అందించాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఆయనతో ఎంపీవో అనిల్‌కుమార్ ఉన్నారు.

గైర్హాజరు లేకుండా పని చేయాలి



మాట్లాడుతున్న ఏజెంట్ గోపాల్ సింగ్

శ్రీరాంపూర్: ఉద్యోగులు గైర్హాజరు లేకుండా పనిచేయాలని ఎస్సార్పీ 3, 3ఏ గ్రూప్ ఏజెంట్ గోపాల్ సింగ్ తెలిపారు. గనిపై బుధవారం గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రతి ఉద్యోగి సంస్థ నిర్దేశించిన నిర్ణీత మస్టర్లను తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. నిర్ణీత మస్టర్లు లేకుంటే ఉద్యోగాల నుంచి తొలగించాల్సి వస్తుందన్నారు. ఉద్యోగం జీవితానికి, కుటుంబానికి ఎంతో ముఖ్యమని చిన్నచిన్న కారణాలతో విధులకు హాజరు కాకుండా ఉద్యోగాన్ని కోల్పోయేలా చేసుకోవద్దన్నారు. సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. మరో మారు ఇలాగే గైర్హాజరు శాతం పెరిగితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో గని మేనేజర్ సంతోష్ కుమార్, సంక్షేమ అధికారి గౌస్ పాషా, ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ మురళి చౌదరి, గని రక్షణ అధికారి శ్రీధర్ పాల్గొన్నారు.

ఆర్వో వాటర్ అందించాలి

శ్రీరాంపూర్: కృష్ణాకాలనీలో సింగరేణి కంపెనీ ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ నుంచి నీటిని సక్రమంగా అందించాలని బీజేపీ నాయకులు వెంకటేశ్ కోరారు. శ్రీరాంపూర్ సివిల్ డీజీఎం అనంద్‌కుమార్‌ను కలిసి బుధవారం ఆయన వినతిపత్రం సమర్పించారు. ఇక్కడ ప్లాంటు ఉన్నా సక్రమంగా తెరువడం లేదని, నిర్వాహణ మెరుగుపర్చాలని కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.

పర్యావరణంతోనే మానవాళి మనుగడ

- ప్లాస్టిక్ వాడకం తగ్గించి, మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవాలని అధికారుల సూచన
- ఘనంగా పర్యావరణ దినోత్సవం
- పాల్గొన్న అటవీ శాఖ అధికారులు

కోటపల్లి: పర్యావరణంతోనే మానవాళి మనుగడ సాధ్యమవుతుందని కోటపల్లి ఎఫ్ఆర్వో రవి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోటపల్లి మండల కేంద్రంలో బుధవారం పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ఫారెస్టు సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం కోటపల్లి రేంజ్ పరిధిలోని అటవీప్రాంతంలో ప్లాస్టిక్, చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేశారు. మొక్కలనూ నాటారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్లు రాందాస్, రాములు, శ్రీనివాస్, బీట్ అధికారులు, బేస్‌క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

వన్యప్రాణుల కోసం పండ్ల మొక్కలు

మందమర్రిరూరల్: మందమర్రి పట్టణాన్ని ఆనుకొని అటవీ ప్రాంతం ఉండడం వల్ల వన్యప్రాణులు జనావాసాల్లోకి వస్తున్నాయని, వాటి ఆహార అవసరాలను గుర్తించి ఖాళీ స్థలంలో విరివిగా పండ్ల మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని మందమర్రి ఏరియా ఇంజనీర్ నాగరాజు (ఏజీఎం) అభిప్రాయపడ్డారు. ఏరియాలోని కేకే-5 గని సమీపంలోని మంకీ ఫుడ్ కోర్ట్ ఆవరణలో ఆ గని మేనేజర్ అల్లావుద్దీన్ ఆధ్వర్యంలో సుమారు రెండు వందల రకాల పండ్ల మొక్కలు నాటారు. నీటి తొట్టీలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గని రక్షణ అధికారి రమేష్, అసిస్టెంట్ మేనేజర్ జశ్వంత్, సంక్షేమాధికారి కార్తీక్, ఫిట్ ఇంజనీర్ నవీన్, పర్యావరణ అధికారి బలరాం, యూనియన్‌ల ప్రతినిధులు ఉన్నారు.

లక్సెట్టిపేట: మండలంలోని ఉపాధి హామీ కూలీలు, ఫారెస్టు అధికారులు బుధవారం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, ఏపీవో వెంకటరమణ, ఈసీ స్వామి, రాజన్న, సిబ్బంది పాల్గొన్నారు.

వేమనపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు శ్యాం చంద్, పోశం తదితరులు పాల్గొన్నారు.

పాతమంచిర్యాల: వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి మొక్కలు నాటాలని వాసవి క్లబ్ సభ్యులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని గౌతమేశ్వర ఆలయం వద్ద మొక్కలు నాటారు.

జన్నారం: పర్యావరణ రక్షణకు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని ఎంపీడీవో శశికళ అన్నారు. మండలంలోని సింగరాయిపేటలో అమృత సరోవర్‌లో భాగంగా ఉపాధిహామీ కూలీలతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పచ్చదనంపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏపీవో రమేష్, ఈజీఎస్ ఏపీవో రవీందర్, ఈసీ విలాస్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

'మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడాలి'

దండేపల్లి: ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడాలని తాళ్లపేట, దండేపల్లి డీఆర్వోలు ప్రమోద్‌కుమార్, పోచమల్లు అన్నారు. మండలంలోని తాళ్లపేట అటవీ రేంజి కార్యాలయం వద్ద బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం రేంజి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఫారెస్టు సెక్షన్, బీట్ ఆఫీసర్లు, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి సతీష్, నాయకులు నర్సయ్య, నజీరొద్దీన్, సలావుద్దీన్ లచ్చయ్య పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో..

మండలంలోని మేదరిపేట అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. పర్యావరణ రక్షణ పద్ధతులు, కంపోస్ట్ ఎరువుల తయారీ, నీటి వనరుల సంరక్షణ పద్ధతుల గురించి సూపర్‌వైజర్ వాణీ వివరించారు. అనంతరం మొక్కలు నాటారు. అంగన్‌వాడీ టీచర్ సుజాత, ఆయా తదితరులు పాల్గొన్నారు.



కోటపల్లి: ప్లకార్డులతో అటవీశాఖ సిబ్బంది

'ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి'



గనిపై మాట్లాడుతున్న మేనేజర్ భూశంకరయ్య

కాసిపేట: పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా నీటి వృథాను అరికట్టి ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని కాసిపేట గని మేనేజర్ భూశంకరయ్య తెలిపారు. మందమర్రి కాసిపేట గనిపై ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. మొక్కలు నాటుతూ భవిష్యత్‌ను కాపాడుకోవాలని, కార్మిక కుటుంబాలు ప్రతిఒక్కరూ ముందుకొచ్చి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి మల్లేష్, ఫిట్ కార్యదర్శి లక్ష్మీనారాయణ, రక్షణాధికారి సునిల్, అధికారులు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఓరియంట్ కంపెనీ ఆధ్వర్యంలో...



ప్లాస్టిక్ సేకరణలో పాల్గొన్న అధికారులు, కంపెనీ ఉద్యోగులు

కాసిపేట: మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సల్పాలవాగు పరిసరాల్లో ప్లాస్టిక్, చెత్తను తొలగించారు. కంపెనీ ప్రెసిడెంట్ సత్యబ్రతశర్మ, యూనిట్ హెడ్ మహేంద్ర ప్రతాప్ జోషి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పర్యాటక ప్రాంతమైన సల్పాలవాగు పరిసరాలలో వాతావరణ పరిశుభ్రతలో భాగంగా 100మంది కార్మికులతో ఆ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. సేకరించిన ప్లాస్టిక్‌ను డంపింగ్‌యార్డుకు తరలించారు. చెట్ల ప్రాముఖ్యతను వివరిస్తూ అధికారులు చెట్లను నాటారు. హెచ్ఆర్ హెడ్ ఆనంద్ కులకర్ణి, కంపెనీ సీనియర్ అధికారులు, వందమందికి పైగా కార్మికులు పాల్గొన్నారు.

'మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షిద్దాం'



మొక్కలు నాటుతున్న రేంజ్ అధికారి

జన్నారం: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షిద్దామని ఇందన్‌పల్లి ఫారెస్ట్ రేంజ్ అధికారి హఫీజొద్దీన్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జన్నారం అటవీ డివిజన్‌లోని ఇందన్‌పల్లి అటవీ రేంజ్‌లో ప్లాస్టిక్ ఏరివేసి, మొక్కలు నాటారు. పర్యావరణం కాలుష్యాన్ని తగ్గించాలంటే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. అడవులను రక్షించడంతో పాటుగా, గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. పర్యావరణం సమతుల్యం లేకుంటే అనర్థాలు సంభవిస్తాయన్నారు. అడవులను రక్షించడంతో అటవీశాఖ అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సెక్షన్ అధికారులు, శివకుమార్, రవికుమార్, బీట్ అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణ దినోత్సవ ర్యాలీ



జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ర్యాలీ

మంచిర్యాలటౌన్: పట్టణంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ హాజీపూర్‌కు చెందిన సభ్యులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సలహాదారుడు గోనె శ్యాంసుందర్‌రావు మాట్లాడుతూ ప్రకృతిని రక్షిద్దాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు వెళ్లాలని కోరారు. ప్లాస్టిక్‌ను నిషేదించి, పంటలపై రసాయనాల వాడకాన్ని తగ్గిద్దామని, భూమిని, నీరును కాపాడుకుందామంటూ మొక్కలు నాటారు. కార్యక్రమంలో డైరెక్టర్లు పూస్కూరి శ్రీనివాసరావు, బొడ్డు శంకర్, గుండా సుధాకర్, జితేందర్‌రావు, సిరిపురం రాజేశం, సింగతి మురళి, గజెల్లి వెంకటయ్య, డాక్టర్ చుంచు రాజ్ కిరణ్, పెద్దపల్లి తిరుపతి, ఆరె మల్లేశ్, దొమ్మటి అర్జున్ పాల్గొన్నారు.

మొక్కల పెంపకం ద్వారానే పర్యావరణ పరిరక్షణ



మొక్క నాటుతున్న అటవీశాఖ అధికారులు

జైపూర్: కాలుష్యం రోజురోజుకు పెరిగిపోతున్న క్రమంలో మొక్కల పెంపకం ద్వారానే ఆ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించవచ్చని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ కాగజ్‌నగర్ డివిజనల్ మేనేజర్ శ్రావణి అన్నారు. అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కుందారంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి శ్రావ్యతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్లాంటు మేనేజర్ గోగు సురేశ్‌కుమార్, డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్లు రాకేశ్, నరేశ్, అధికారులు రవికుమార్, శ్రీనివాస్, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు. జైపూర్ అటవీశాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ రేంజర్ సాగరిక, ఎఫ్ఎస్‌వో రాంసింగ్, ఎంపీవో అనిల్‌కుమార్, పంచాయతీకార్యదర్శి ఉదయ్‌కుమార్ వెలిశాల మల్లన్న స్వామి ఆలయం పరిసరాల్లో ప్లాస్టిక్ చెత్తను సేకరించి డంపుయార్డుకు తరలించారు.

ప్లాస్టిక్ కవర్లు నిషేధించండి.. పర్యావరణం కాపాడండి



జ్యూట్ బ్యాగులు పంపిణీ చేస్తున్న జీఎం

మందమర్రిరూరల్: ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని ప్రతి ఒక్కరూ నిశేదించి పర్యావరణాన్ని కాపాడాలని ఏరియా జీఎం మనోహర్ పిలుపునిచ్చారు. ఏరియా జీఎం ఆఫీస్ ఆవరణలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి హాజరై కార్యాలయ సిబ్బందికి జ్యూట్ బ్యాగులు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎస్వోటు జీఎం రాజేశ్వరరెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏరియా పర్యావరణ అధికారి ప్రభాకర్, ఏరియా అధికారులు, యూనియన్ల ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



తాళ్లపేట రేంజ్ కార్యాలయం వద్ద అవగాహన సదస్సు



మందమర్రిరూరల్: మొక్క నాటుతూ...



కోటపల్లిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఫారెస్టు సిబ్బంది



లక్సెట్టిపేట: ర్యాలీ నిర్వహిస్తున్న కూలీలు



మొక్క నాటుతున్న ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది



కాసిపేట గనిపై ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు



ప్లాస్టిక్ ఏరి సంచుల్లో నింపిన అటవీ సిబ్బంది

ఈజీఎస్ టీఏ అత్యుత్సాహం

- ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఉద్యోగి



పెద్దపల్లి ఎంపీని కలిసి అభినందనలు తెలిపిన టీఏ

కోటపల్లి: ఎన్నికల కోడ్ ఉల్లంఘించి మండలానికి చెందిన ఈజీఎస్‌లో టీఏగా పనిచేస్తున్న సతీశ్ ఇటీవల పెద్దపల్లి ఎంపీగా గెలిచిన వంశీకృష్ణను కలిసి అభినందనలు తెలపడమే కాకుండా, విజయోత్సవ ర్యాలీ నిర్వహించగా అందులో పాల్గొని డ్యాన్స్ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ ఉద్యోగి ఏ పార్టీ అధికారంలో ఉంటే, ఆ పార్టీ నాయకులతో ఉంటూ నాయకుల మెప్పుపొందేందుకు నానా ప్రయత్నాలు చేస్తుంటాడని, ఉద్యోగ సమయంలో కూడా విధులకు హాజరవకుండా నిత్యం రాజకీయ నాయకులతో ముందువరసలో ఉండి అన్నీ తానై నడిపిస్తుంటాడని తోటి ఉద్యోగులే చెప్తుంటారు. అయినా ఈ ఉద్యోగిపైనా ఇప్పటి వరకు ఉన్నతాధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం దారుణమని ఇతర పార్టీల నాయకులు మండిపడుతున్నారు. పార్టీ జెండాల నడుమ కార్యకర్తలతో కలిసి మంగళవారం జరిగిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొనడమే కాకుండా, ప్రత్యేకంగా అభినందనలు తెలిపిన ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నా, అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. బుధవారం ఉదయం చెన్నూర్ క్యాంప్ కార్యాలయంలో కూడా జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ మీడియా సమావేశానికి తాను ఒక కార్యకర్తల హాజరై ఎమ్మెల్యేకు సన్నిహితుడిగా చెప్పుకుంటూ క్యాంప్ ఆఫీసులోనే కార్యకర్తలతో కలిసి ఉండటం గమనార్హం. ఇదే విషయంపై డీఆర్డీవో కిషన్‌ను వివరణ కోరగా ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా చేయడం తప్పు. విచారణ జరిపించి తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రమాదాలు జరగకుండా ఉత్పత్తి సాధించాలి



నినాదాలు చేస్తున్న అధికారులు, ఉద్యోగులు

కాసిపేట: ఉద్యోగులందరూ జూన్ నెలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ సూత్రాలు పాటిస్తూ జాగ్రత్తగా ఉత్పత్తి సాధించాలని మందమర్రి ఏరియా రక్షణాధికారి రవీందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రాందాసు సూచించారు. మందమర్రి ఏరియా కాసిపేట 2గనిలో బుధవారం ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, ఎగ్జిక్యూటివ్‌లతో ప్రత్యేక భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బదిలీ ప్రక్రియ ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలి

జన్నారం: ప్రభుత్వం త్వరలో చేపట్టే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ఆఫ్‌లైన్ ద్వారా నిర్వహించాలని తెలంగాణ ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భుక్య రాజేశ్ నాయక్ డిమాండ్ చేశారు. ఆన్‌లైన్‌లో చేయడం ద్వారా అనేక సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు.

కరెంట్ పోయిందా.. కాల్ చేయండి



మంచిర్యాలఅగ్రికల్చర్: జిల్లాలో విద్యుత్ అంతరాయానికి సంబంధించిన ఏదైన సమస్యలు తలెత్తితే వినియోగదారులు సంబంధిత ఏఈలకు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని వెంటనే సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని ఎస్ఈ శ్రావణ్‌కుమార్ తెలిపారు. విద్యుత్ పరమైన అత్యవసర పరిస్థితులు, ఫ్యూజ్ అగిపోవడం, విద్యుత్ సరఫరా, తదితర సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. మంచిర్యాల డివిజన్ కంట్రోల్ రూమ్ నంబర్ 85003 89856, బెల్లంపల్లి డివిజన్ కంట్రోల్ రూమ్ నంబర్ 85003 89976, ఆయా టౌన్ల పరిధి, మండలాల పరిధిలోని ఏఏఈ, ఏఈలను వినియోగదారులు సంప్రదించాలని తెలిపారు.

ఏరియా	అధికారి	ఫోన్ నంబర్
మంచిర్యాలటౌన్-1	ఏఈ	9491075602
మంచిర్యాలటౌన్-2	ఏఏఈ	9491075603
మంచిర్యాలటౌన్-3	ఏఏఈ	8500392163
మంచిర్యాల రూరల్	ఏఏఈ	9491075618
మందమర్రి	ఏఏఈ	9491075604
ఖ్యాతన్‌పల్లి	ఏఏఈ	8500392089
హాజీపూర్	ఏఈ	9491075619
చెన్నూర్	ఏఏఈ	9491075606
భీమారం	ఏఈ	9491074552
కోటపల్లి	ఏఏఈ	9491075611
జైపూర్	ఏఏఈ	9491075608
కొమ్మెర	ఏఏఈ	9491075607
లక్సెట్టిపేట	ఏఏఈ	9491075613
జన్నారం	ఏఏఈ	9491075615
దండేపల్లి	ఏఏఈ	9491075616
బెల్లంపల్లి టౌన్	ఏఈ	9491075629
బెల్లంపల్లి రూరల్	ఏఏఈ	8331011367
కాసిపేట్	ఏఈ	9491075605
తాండూర్	ఏఏఈ	9491075632
భీమిని	ఏఏఈ	9491075637
నెన్నెల	ఏఏఈ	7382633861
వేమనపల్లి	ఏఈ	8500390028

వాటర్ ట్యాంక్‌లు మరమ్మతు చేయించాలని వినతి

చెన్నూర్: పట్టణంలో మధునంపోచమ్మ, మైసమ్మ ఆలయాల ఆవరణలో గల ట్యాంక్‌ల నుంచి నీరు వృథా పోతున్నాయని అధికారులు వెంటనే మరమ్మతులు చేయించాలని కోరుతూ ఏబీవీపీ, బీజేపీ నాయకులు బుధవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ గంగాధర్‌కు వినతి పత్రం అందజేశారు. లీకేజీల కారణంగా పరిసరాలు బురదమయంగా మారి భక్తులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.

దివ్యాంగులకు ఉచిత బస్సుపాసుల పంపిణీ

మంచిర్యాలఅర్బన్: స్థానిక బస్‌స్టేషన్‌లో మమత ఆధ్వర్యంలో బుధవారం దివ్యాంగులకు ఉచిత బస్సుపాసులు పంపిణీ చేశారు. వంద మంది దివ్యాంగులకు ఉచితంగా బస్సుపాసులను అందజేశారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ దేవపాల, మంచిర్యాల మహిళ తరంగిణి (మమత) అధ్యక్షురాలు రాచకొండ మంజుల, కార్యదర్శి లత తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

గ్రీన్ చాంపియన్ అవార్డుకు ఎంపిక

లక్సెట్టిపేట: స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల రాష్ట్రస్థాయి గ్రీన్ చాంపియన్ 2024 అవార్డుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజా తెలిపారు. హైదరాబాద్‌లో చీఫ్ సెక్రటరీ శాంతికుమారి చేతుల మీదుగా బుధవారం అవార్డును అందుకున్నట్లు తెలిపారు. కళాశాలలో పర్యావరణం చెట్ల పెంపకం కాలుష్యాన్ని నియంత్రించినందుకు అవార్డు లభించిందన్నారు.

కాంగ్రెస్ గెలుపు సంబురాలు

శ్రీరాంపూర్: పెద్దపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ గెలుపుపై ఐఎన్టీ యూసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్కే 6 గనిపై ఆ యూనియన్ నాయకులు బుధవారం టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు.

చెన్నూర్‌రూరల్: మండలంలోని అంగ్రాజ్‌పల్లిలో బుధవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు.

విద్యుత్‌షాక్‌తో గేదె మృతి

చెన్నూర్‌రూరల్: మండలంలోని కొమ్మెర గ్రామంలో బుధవారం కమ్మగోని విజయలక్ష్మికి చెందిన గేదె రోజులాగే ఉదయం మేతకు వెళ్లే సమయంలో గ్రామ సమీపంలోని విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్త్ తీగ తగిలి అక్కడికక్కడే మృత్యువాత పడింది.

8న ఉచిత చేపమందు పంపిణీ

దండేపల్లి: మృగశిర కార్తె ప్రవేశం సందర్భంగా ఈ నెల 8న దండేపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉబ్బసం వ్యాధిగ్రస్తుల కోసం ఉచిత చేపమందు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కార్యకర్తకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

జన్నారం: మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాంగ్రెస్ కార్యకర్త ముత్యం సతీశ్ అమ్మమ్మ మృతి చెందగా, మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్ బుధవారం ఆయన్ను పరామర్శించారు. ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

మొక్కు తీర్చుకున్న అభిమాని

జన్నారం: పిఠాపురం ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్, ఆదిలాబాద్ ఎంపీగా గెడం నగేశ్‌లు గెలువాలని మొక్కుకున్న అభిమాని జన్నారం మండలకేంద్రానికి చెందిన బీజేవైఎం అధ్యక్షుడు ముడుగు ప్రవీణ్ కుమార్ వారిద్దరూ గెలువడంతో బుధవారం ఆంజనేయస్వామి ఆలయంలో 51 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నాడు.

మొక్కులు తీర్చుకున్న బీజేపీ నాయకులు

చెన్నూర్: మోడీ నాయకత్వంలో బీజేపీకి 240సీట్లు రావడంపై బీజేపీ నాయకులు స్థానిక మదనం పోచమ్మ ఆలయంలో 240 కొబ్బరి కాయలు కొట్టారు.